యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

RNI APTEL / 2006 / 17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ 5

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER
PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

CHRISTAVANAADU
Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040

Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

సంపుటి : 12 సంచిక : 23 2018 జూలై 16-31 పేజీలు : 8

సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.



గర్వం పోయేది జ్ఞానంతోటే

- కందాడై రామానుజా చార్యులు



సైతాను అన్నీ దోచుకోగలడేమోగాని నీకు దేవునికి మధ్య ఉన్న సంబంధాన్ని మాత్రం దోచుకోలేడు

- సామ్యూల్ ఆర్.పట్టా హైద్రాబాద్



పాపానికి పెరుగుదల ఎంత గొప్పగా ఉంటుందో.. పునాదులు అంత బలహీనంగా ఉంటాయి

- కళ్యాణ్ రామ్ 'కత్తి' చిత్రంలో




ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు ★

లోకంలో శరీరానుసారంగా జీవించేవారిని వరపుత్రుడనదగునా?! అలా అన్నవారు అన్పించుకున్న వారు శాపాలను కొని తెచ్చుకున్నవారే. జాగ్రత్తసుమా!


'పరలోకానికి' సంబంధించిన సంగతులను గూర్చి 'నరలోకంలో' అనేక వివాదాలు పుడుతున్నాయి. పుడుతూనే ఉంటాయి. ఇది చరిత్ర చెప్పిన నిజం. అందుకు పరిశుద్ధ గ్రంథమే ఓ సాక్ష్యం.

వివాదాలను రూపుమాపాలంటే అందుక్కారణం కూలంకషంగా ఎరగాలి. సమస్యను సామరస్యంగా పరిష్కరించాలి. అదే దైవిక సంబంధమైనదైతే?! పరిష్కరించేందుకు దైవగ్రంథాన్ని దైవచిత్తానుసారంగా ఎరగాలి. అందులో దేవుని మనసుంది. ఆ మనసేంటో ఎరిగిన వారు మాత్రమే ఆయన్ను గూర్చి మిగతా వారికి తెలుపగలరు. దైవ గ్రంథమైన పరిశుద్ధ గ్రంథం ఎరగాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. 2లో

## ప్రశ్నలు

1) 'తప్పిపోయిన కుమారుడు' ఉపమానములో ఇద్దరు కుమారులుగలరు (లూకా 15:11) "నూతన నిబంధన" పెద్ద కుమారుడు ఎవరు? చిన్న కుమారుడు ఎవరు?

2) దావీదు మహారాజు తల్లి పేరేమి? "పాత నిబంధన"



మీ జవాబులకు గడువు : సెప్టెంబర్ 5వ, తేదీ వరకు

**ఖచ్చితమైన జవాబులకు బహుమతి 500/- రూ.లు 'క్రైస్తవనాడు' ద్వారా చెల్లింపబడును**

ప్రశ్నోత్తరుడు : **డా.జాన్ దేవదాస్**, హైద్రాబాద్

**జవాబులు ఎక్కువమంది చెబితే చీట్లువేసి వారిలో ఇద్దరిని ఎన్నికచేసి, ఆ వివరాలు సెప్టెంబర్ 16-30 'క్రైస్తవనాడు'లో ప్రచురిస్తాం.. బహుమతులు పంపిస్తాం! దేవుని వాక్యం యెడల అనేకులకు ఆసక్తి కలిగించి పురిగొల్పాలన్న డా.జాన్ దేవదాస్‌గారి ఆలోచనబట్టి రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమ కొనసాగింపుపై మీ అభిప్రాయాలనూ ఆహ్వానిస్తున్నాం - బ్రదర్ వై.కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్).**




DOWNLOAD FREE ! 'CHRISTAVANAADU' App @ GOOGLE PlayStore

### లోకోక్తి

➤ తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక క్షణం కూడా సోమరిగా ఉండలేడు. - గాంధీజీ.

Grant thee according to thine own heart, and fulfill all thy counsel. Ps. 20:4

NGO CONSULTENCY
Under the Amen Society Patron (NGO)

-: OUR SERVICES / DOCUMENTATIONS :-

1. Society, Association, Federation, Foundation, Trust.
2. PAN, 12A, 80G & FCRA Applications.
3. Web Creations & Renewals.
4. Society Renewals & Amendment Procedures.
5. Accounts & Audit, IT Returns File Undertaken.
6. Church & Pastors necessities.
7. Minutes Register Work, Annual Reporting.
8. General Documents.

Advt.

Contact: Rev. P. Prabhudas B.A. B.D
Email: prabhudasp2@yahoo.com
PRAISE THE LORD
Cell: 9494026841




## భీమిలి (విశాఖపట్నం)లో రాబోవు ఎన్నికల్లో ఏం జరగనుంది?!




**● ప్రముఖ విద్యావేత్త ఆలీవర్ రాయి జనసేన పార్టీలో చేరడానికి కారణాలేంటి?!**

**● రాష్ట్ర విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు బలమైన ప్రత్యర్థి?! ఆయన్నెలా ఢీకొంటారు.. ఢీకొనేందుకు ఎటువంటి పాచికలు వేస్తారు?**

**● ఒకవేళ ముక్కోణపు పోటీ అయితే ఎలాంటి ప్రణాళికలేస్తారు.. నెగ్గుతారు?**

**● ఆ నియోజక వర్గ ప్రజల్లో ఆలీవర్ రాయికున్న పట్టు ఎంత? క్రైస్తవుల సహకారమెంత?**

తదితర అనేక అంశాలపై భీమిలి నియోజకవర్గ ప్రజల్లో అనేక చర్చలు జరుగుతున్నాయి. ఇప్పట్నుంచే ఆ నియోజకవర్గంలో ఎన్నికల వేడి కనబడుతోందని వింటున్నాం. ఆ యా వివరాలు ఆయన మాటల్లోనే ఆగస్టు ప్రత్యేక సంచికలో..!



(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు పరిశుద్ధ గ్రంథమే స్వసాక్ష్యమిచ్చుకుంది. అదేదనగా....

**ఆత్మానుసారులు ఆత్మ విషయములను 'మనస్కరింతురు'. ★**

దేవుడు ఆత్మని పరిశుద్ధ గ్రంథం చెబుతుంది. ఆయాత్మను గూర్చి ఎరగాలంటే శరీరానుసారమైన మనస్సుతో జీవిస్తూ ప్రయాసపడేవారికి సాధ్యం కానిదని చెప్పగలం. ప్రతివారిలోను ఆత్మ ఉందని, అది దేవుడు పెట్టిన దీపమని పరిశుద్ధ గ్రంథం చదువుతున్నవారికి తెలుసు. ఆయాత్మనే 'ఆర్పకుడి' అని దేవుడు మనల్ని హెచ్చరించిన సంగతీ క్రైస్తవులు పరిశుద్ధ గ్రంథంలో చదవక మానరు. అందువల్ల దేవుడు మనందరిలో ఉంచిన తన ఆత్మను ఆర్పుకోకుండా ప్రతిదినం వెలిగించుకుంటూ మన వెలుగు లోకాన ప్రకాశింపజేయాలి. ఇందుకు విరుద్ధంగా మీ జీవితాలున్నట్లైతే మీరు క్రైస్తవులు కారు. అట్టివారు కేవలం క్రైస్తవులన్పించుకుంటున్న వారు.

దైవాత్మ చెప్పు సంగతులను ఎరగాలంటే ఆయన మనలో దీపంగా పెట్టిన ఆయన ఆత్మను ఆరిపోకుండా వెలిగించుకోవాలి. ఆ బాధ్యత మనపైనే ఉందన్నది గమనార్హం. ఇలా బ్రతికేవారికే పరిశుద్ధ గ్రంథంలోగల దేవుని మనస్సు అవగతమౌతుంది. వారే దేవుని ఉద్దేశ్యాలను లోకంలో అందరికీ వినిపిస్తూ కన్పడేట్లు ఆవిష్కరించగలరు. ఇందుకూ పరిశుద్ధ గ్రంథమే సాక్ష్యం.

**దేవుని ఆత్మ 'అన్నిటిని' దేవుని 'మర్మములను కూడ' పరిశోధించు చున్నాడు. ★**

చదివారుగా! దేవుని ఆత్మను ఆర్పుకోక వెలిగించుకుంటూ దినదినానికి తమ ప్రకాశాన్ని లోకాన ప్రసరింపజేసుకున్న వారికి పరిశుద్ధ గ్రంథంలో గల దేవుని మనస్సు సుళువుగానే అర్ధమౌతుంది. అట్టివారు దేవుని దేవునిగానే లోకానికి ప్రకటిస్తారు. దేవునితో ఎవర్నీ సమం చేసేందుకిష్టపడరు. చేయరు కూడా.

లోకంలో జీవించే కొద్దిపాటి జీవితానికే సుఖ భోగాలందించేందుకు ప్రయాసపడువారే ఇష్టారాజ్యంగా వ్రాస్తారు.. చెబుతారు. దేవుని, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని లోకంలో శరీరానుసారంగా జీవించేవారితో సమానునిగా చేస్తారు. తద్వారా పొగిడించుకున్నవారూ, పొగడినవారూ శాపగ్రస్తులవుతున్నారు. ఎందుకంటే నా మహిమను మరి ఎవనికి ఇచ్చువాడనుకానని దేవుడే పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. అలాగే 'ఇతను సమానుడని ఎవని నాతో సమానునిగా చేయుదురనీ' దేవుడు మనల్ని ప్రశ్నించిందీ చదువగలం. కాబట్టి జాగ్రత్త!

ఈ లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తే ఓ వరం. ఇది పరిశుద్ధ గ్రంథం సంపూర్ణంగా ప్రకటించింది. అందుకెన్నో రుజువు లున్నాయి.. ఆధ్యాత్మికంగా భౌతికం గానూ. అందువల్ల డబ్బుకోసమో, మరింకదేనికోసమో ఎట్టి ప్రలోభాలకు క్రైస్తవులు గురియై ఎవరిని గూర్చి దేవునికి సాటియైనవానిగా, వరపుత్రునిగా చెప్పరు.. వ్రాయరు.




'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చెబుతున్నదదే. 'మనకు కుమారుడను గ్రహించబడెనని' యెషయా గ్రంథంలో వ్రాసింది చదువుతున్నాం. ఆ కుమారుడే యేసుక్రీస్తని క్రొత్త నిబంధన గ్రంథము 'సంపూర్ణంగా' బయల్పరచింది. సర్వలోకులకు తండ్రియైన దేవుడు ఆ కుమారున్నే ఏర్పరచుకొన్నానని చెప్పిన దేవుని మాటను మొదటే ఈ ఆర్టికల్లో మీరు చదివారు. ఇంతగా పరిశుద్ధ గ్రంథంలో దేవుని మనసు ఆవిష్కారమౌతున్నా అనేకులు గ్రహింపకున్నారెందుకో ఆలోచించాలి. ఒకడు అదిగో యేసుహస్తం దిగొచ్చుట చూస్తున్నానంటాడు. మరొకామె పిచ్చిపిచ్చి పదాలు వల్లెవేస్తూంటుంది. మరొకడు రాత్రే హస్తం ముట్టిందంటాడు. మరో పిచ్చోడు ఇంకాస్త ముందుకెళ్లి పరలోకానికి ప్రభువే తీసుకెళ్లాడంటాడు. నరకాన్నీ చూసానంటాడు. ప్రభువూ నేనూ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడే మాట్లాడుకొంటామన్నవారూ ఎక్కువే. ప్రభువు చెబితేనే ఇవన్నీ చేస్తున్నానంటాడు ఒకడు. ఈ రాత్రే మరో మార్మాన్ని ప్రభువు వచ్చి చెప్పాడంటాడొక మూర్ఖుడు. క్రొత్త క్రొత్త విషయాలు, ఈ లోకసంబంధ స్థిరచరాస్తుల విషయాలు, కాలేజీల విషయాలు ప్రభువే మాతో చెప్పాడంటూ వాటిని కూర్చుకొంటూ, పోగేసుకుంటూ 'పోతున్నా'రెందరో! ఇవన్నీ దైవసంబంధాలు కావని అందరూ ఎంత వేగంగా ఎరిగితే అంత మంచిది. దేవుని ఆత్మ దేవుని సంగతులే చెబుతుంది. దేవుని కార్యాలను బయల్పరస్తుంది. అవి మానవులకందనివి. పరిశుద్ధ గ్రంథం అట్టి సాక్ష్యాన్నే ఇచ్చింది. పైన చెప్పుకున్నట్లు లోకసంబంధమైన వాటిని గూర్చి దైవాత్మ చెప్పదు, బయల్పరచదు. లోకసంబంధ చరస్థిరాస్థులు మనకంటే ఇతరులకెన్నో ఉన్నాయి. వాటిని వారు మనకంటే ఎక్కువే పొందారు. కాలేజీ లున్నాయి. వాటిని నిర్విఘ్నంగా నడుపుతూనే ఉన్నారు.

మనుషులు సుళువుగా చేస్తున్న వాటినే దేవుని ఆత్మ బయల్పరుస్తూ చేయుటకు సహకరిస్తుందా? ఆలోచించాలి. అవి నడుపుటకు, పొందుటకేనా దేవుని ఆత్మ! ఇది చాలా విడ్డూరం.. కాదు కాదు ఘోరం. భౌతికావసరాలకు దైవాత్మ సహాయం కోరేవారు దేవుని మనసెరుగనివారే. ఇతరులకు వారికి తేడాయేలేదు. దేవుని కార్యాలు బలమైనవి.. ఘనమైనవి. అవి మనలో చేసి లోకానికి చూపుతారు దేవుడు. తద్వారా తన్ను తాను మహిమ పరచుకోవాలనుకుంటారు. అందుకే యేసు పలికిన మాట మీకోసారి గుర్తుచేస్తున్నా... మనుష్యులకు 'అసాధ్యమైనది' 'దేవునికి సాధ్యం'. దేవుడు మనయెడల కలిగున్నదాన్ని మాత్రమే మనజీవితాల్లో నెరవేరేట్లు కోరాలి. అవి అనూహ్యమైనవి అజరామరమైనవని గుర్తించండి. సామాన్యంగా అన్పించేవి, ఇతరులిప్పటికే చేస్తున్నవి, చేయ సంకల్పించినవే మీరూ చేయాలన్న ఉత్సుకత చూపకండి. చూపితే దేవుని కార్యాలు మీ జీవితాల్లో చూడలేరు. దేవుడు ఎవరికీ కన్పడరంటే మనలో చాలా మందికి పట్టరాని కోపమొస్తుంది. ఎందుకంటే అట్టి బోధల్తో కాలం వెల్లబుచ్చేసారిప్పటికే. ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు' అని మొదట్లోనే యేసుక్రీస్తుని గూర్చి చదివారుగా..! అప్పుడే దేవుడు మరోమాట కూడా అన్నారు. అదీ చదవండి.

**ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి వచ్చెను. ★**

ఇప్పుడాలోచించి చెప్పండి. తండ్రియైన దేవుడు తన ప్రియకుమారుడైన యేసు మాటను వినమంటున్నారా?' లేక కనబడుతూ చెబుతాడంటున్నారా? దేవుడు వ్రాయించిన మాటలే మనం చదవాలి. వాటిద్వారా దైవచిత్తాన్ని ఎరగాలి. లోకానికి ప్రకటించాలి. పరిశుద్ధ గ్రంథంలో అనేక చోట్ల వినమనే ఉంది. యేసుకూడా చదవలేదా అనే ప్రశ్నించారు. ఆయనే ఇప్పటివరకు కనబడి అందరికీ చెప్పేదుంటే ఇక పరిశుద్ధ గ్రంథమెందుకు? వృథాయేగా? కొన్నివందల సంవత్సరాలు దేవుడు 'దీర్ఘశాంతముతో' వేచియుండి లేఖనాలను వ్రాయించి భద్రపరచి ఉంచుట వెర్రితనమేగా? దేవుడు ప్రతిరోజూ ప్రతివానికి కన్పడి చెప్పగల సమర్థుడేగా! అలా కన్పడి చెప్పేబదులు పరిశుద్ధ గ్రంథమెందుకు వ్రాయించారు? ఆలోచించాలి. ఈ రోజు ఎవరికైనా ఎదైనా క్రొత్త విషయం చెప్పారంటే పరిశుద్ధ గ్రంథంలో దాన్ని వ్రాయించుట దేవుడు మరచారనేగా అర్థం. మతిమరపువాడు దేవుడెట్లవగలడు? ఆలోచించాలి. కాబట్టి తప్పుడు రాతల్తో, బోధల్తో దేవుని మనతో సమానునిగా చేయకండి.

**అందుకు యేసు నీవు దేవుని వరమును - నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్నవాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు.★**


పై వాక్యంద్వారా స్వసాక్ష్యమిచ్చుకున్న మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని వరము. ఆ వరమే మన పాలిట రక్షణకు కారణమైంది. ఇది దేవుని వలన మనకు దయచేయబడిన 'ఉచిత కృప'. ఇది పరిశుద్ధ గ్రంథం లోకానికి వెల్లడిచేసిన 'సత్యము'. దాన్నెరుగుట మనందరికీ అవశ్యం. ఎరిగినదాన్ని ఇతరులకు తెల్పుటే దేవుని పనిచేయుట. ఆ పని మన బ్రతుకుల్లో శక్తిలోపం లేకుండా చేయాలి. మన నుంచి దేవుడు కోరేదదే. మనం దేవుని చిత్తానుసారం ఈ లోకాన జీవించేందుకే ప్రయత్నించాలి. దేవుడే సహాయకులై నడుపుతారు. అప్పుడు పౌలువలే మనం ఇలా అనగలం..

**చెప్పశక్యము కాని 'ఆయనవరమును' గూర్చి 'దేవునికిస్తోత్రము!' ★**

దేవుని వరమైన యేసుక్రీస్తే దైవ పుత్రునిగా లోకానికి వచ్చి 'శకపురుషుడై' తనయందు అనగా క్రీస్తుశకంలో లోకాన్ని పాలిస్తున్న 'దేవుని వరపుత్రుడే' మన ప్రభువైన యేసుక్రీస్తు.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

# అధర్మంతో పోరాడే ఇర్మియాలు కావాలి


రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్


ఆసక్తికరమైన కథ ఒకటి చలామణిలో ఉంది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన దైవభక్తులు బిల్లీగ్రాహం, ఓరల్ రాబర్ట్స్, రాబర్ట్ షూలర్‌లు చనిపోయి పరలోకానికి వెళ్ళారట! అక్కడ ఇన్‌చార్జిగా ఉన్న పేతురు ఆ ముగ్గురినీ చూసి, మీ నివాస స్థలాలు ఇంకా పూర్తికాలేదు. ఈలోగా కొన్నాళ్ళు నరకంలో ఉండి అక్కడి పరిస్థితులు కూడా చూసి రమ్మన్నారు. రెండు రోజుల్లో నరకం నుండి పేతురుగారికి కబురొచ్చింది. 'బిల్లీ గ్రాహం ఇక్కడి వారందరికీ సువార్త చెప్పి మార్చేస్తున్నాడు. ఓరల్ రాబర్ట్స్ ప్రార్థన చేసి అందరినీ స్వస్థపర్చుతున్నాడు. రాబర్ట్ షూలర్ ఇక్కడంతా ఎయిర్‌కండిషనింగ్ చేయడానికి ప్లాన్ వేశాడు. అందువల్ల వెంటనే ఆ ముగ్గుర్నీ పరలోకానికి రప్పించుకొండంటూ సైతాను ప్రాధేయపడ్డాడు. నరకాన్ని కూడా పరలోకంగా మార్చగలిగిన వాడే అసలు సిసలైన దైవసేవకుడు. అలాంటి వాడే ఇర్మియా ప్రవక్త కూడా. ప్రజలు తమ దేవుణ్ణి పూర్తిగా మర్చిపోయి పరమ పాపభూయిష్టమైన జీవితాన్ని గడుపుతున్న గడ్డు పరిస్థితుల్లో ఇర్మియాను దేవుడు తనకు ప్రవక్తగా నియమించుకున్నాడు. 'పెళ్ళగించుటకును, విరుగగొట్టుటకును, నశింపజేయుటకును, పడదోయుటకును, కట్టుటకును, నాటుటకును నేను ఈ దినమున జనుల మీదను రాజ్యముల మీదను నిన్ను నియమించియున్నాను' (ఇర్మి 1:10) అని అతని నియామక పత్రంలో దేవుడు పేర్కొన్నాడు. ఇర్మియా కొరకు దేవుడు నిర్దేశించిన ఈ ఆరు పనులూ దేవుని రాజ్య నిర్మాణానికి సంబంధించినవే. దేవుని రాజ్యం వినూత్నంగా కట్టబడాలి లేదా నాటబడాలి అంటే అవినీతితో కుళ్లిపోయిన సంఘవ్యవస్థ కూకటివేళ్ళతో పెకిలించబడాలి. భ్రష్టనాయకత్వపు నడ్డి విరగ్గొట్టబడాలి. సాతాను ప్రేరేపిత ప్రతిఘటన పడద్రోయబడాలి. సమగ్రమైన ఈ కార్యక్రమాన్ని దేవుడు ఆనాడు ఇర్మియాకు, ఈనాడు ప్రతివిశ్వాసికీ అప్పగిస్తున్నాడు.

అవినీతితో, పాపంతో విశ్వాసి ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదు. అందుకు చాలా స్థైర్యం, ధైర్యం, మానసిక బలం కావాలి. నరులను ఆశ్రయించేవాడు, యెహోవా నుండి తన హృదయాన్ని దూరం చేసుకునేవాడు, అందుకు పనికిరాడని దేవుడు ఇర్మియాకు తెలియజేసాడు (ఇర్మి 17:5). అవినీతి, ఆశ్రిత పక్షపాతం, అన్యాయం, దౌర్జన్యం, కుటిల రాజకీయాలు సాతానుకు చెందిన అవలక్షణాలు, ఇర్మియా కాలంలో దేవుడు తన ప్రజల అవిధేయతతో ఎంతగా విసిగిపోయాడంటే సాక్షాత్తుగా మోషే, సమూయేలు ప్రవక్తలు వచ్చి వారి పక్షంగా విజ్ఞాపన చేసినా వారిని నేనంగీకరించనని స్పష్టం చేసాడు (ఇర్మి 15:1). దేవుని బిడ్డలు తప్పిపోయినప్పుడు, అవిధేయులైనప్పుడు ఆ కాలంలో మోషే, సమూయేలు వంటి ప్రవక్తలు వారి పక్షంగా దేవుని పాదాలు ఆశ్రయించేవారు. అలాంటి వారు ఇప్పుడు ఎక్కడున్నారు? పైగా ఎటుచూసినా విశ్వాసుల మధ్య విభేదాలు సృష్టించి సొంత ప్రయోజనాలు, స్వార్థం కోసం దేవుని సంఘాన్ని కొల్లగొట్టుకునే తోడేళ్ళే ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. వారి నోటినిండా అబద్దాలు, హృదయంనిండా వ్యభిచార తలంపులే కదా! అందుకే ఆ తోడేళ్ళతో పోరాడేందుకు ఈనాడు ఇర్మియాలు కావాలి. ప్రతి విశ్వాసి ఒక ఇర్మియాగా పరివర్తన చెందాలి.

'క్రైస్తవనాడు' యాప్ 'గూగుల్ ప్లేస్టోర్'లో ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోగలరు
- ఎడిటర్.

DOWNLOAD FREE !
'CHRISTAVANAADU'
App @ GOOGLE PlayStore

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# చచ్చేవరకు సేవ!

లోకంలో ప్రతివారు తాము చచ్చేవరకు సేవ చేయాల్సిందే. ఆ సేవ వారి కుటుంబీకుల్ని ప్రభావితం చేయాల్సిందే. లేకుంటే పుట్టుకకు అర్థం లేదంటారు ఆధ్యాత్మికులు, విజ్ఞులు. మనం చేసే సేవ ఇతరులకు మాదిరి చూపాలి. ఎంతో చేస్తేనే సేవ కాదు, ఉన్నంతలో చేసేదీ సేవేనని గుర్తించి సేవ చేస్తూనే ఉండాలి. అట్టివారెక్కువున్న దేశాలే అభివృద్ధికి నోచుకుంటాయి, ఉన్నత శిఖరాలనధిరోహిస్తాయి. అలాంటి వారే చిరకాలం గుర్తుంటారు. మహాత్ములౌతారు, మహోన్నతులుగా గుర్తించబడతారు. అంతగా వారికి గుర్తింపు వచ్చిందంటే అందుక్కారణం- వారు చచ్చే వరకు తమ తోటి వారి కొరకు సేవలందించారు. ప్రపంచ చరిత్రలో అట్టివారెందరో కన్పడతారు. ఎంతసేపూ వారినే తలంచుకొనుట కంటే వారిని బట్టి పురిగొల్పబడి మనమూ సేవ చేయుట మంచిది. గుర్తింపు కోసం సేవ చేసేవారూ లేకపోలేదు. అయితే చేసిందానికి తగిన గుర్తింపు ఎప్పటికైనా రాక మానదు. మన తర్వాతి తరాల్లో దాని గురించి చర్చలు జరగక మానవు. ఆ చర్చలు దారి తప్పుతున్న కొందర్నైనా మార్చక మానవు. మన ముందు తరాల్లో అనేకులు అదే చేసారు. మనం దానికి కొనసాగింపునివ్వాలి. ఇది తరతరాలుగా అప్రతిహతంగా సాగాలి. అట్టి సేవను చచ్చేవరకు చేసి చూపిన యేసుక్రీస్తు మనకు మాదిరి. ఆయన వల్ల ప్రభావితమైన ఆయన శిష్యులు, వారి వల్ల మన ముందుతరం, మనతరం వారు అట్టి సేవకు సాక్షులుగా ఉన్నారు. మన తర్వాతి తరాలూ ఉండేట్లు పునాది మనం వేయాల్సిందే. ఆ పునాదిపై భావి తరాలు కట్టబడాలి. అపుడే మనం క్రీస్తు అనే ఒకే ఒక గురువుకు నిజమైన శిష్యులమవగలం! ఏమంటారు?

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 7981542666 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమ త్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



నా నోరు యెహోవాను స్తోత్రము చేయును; శరీరులందరు ఆయన పరిశుద్ధ నామమును నిత్యము సన్నుతించుదురు గాక ★

# దేవుని అద్భుత నిర్మాణం... మన శరీరమే!

### అందువల్లే అది ఆయనకు ఆలయమైంది

దేవుడు మనకు తెలియని ఎన్నో ఆశ్చర్యకర సంగతులు భూమ్యాకాశాలను గురించి పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించారు. అలాగే దేవుడు చేసిన మన శరీరమే ఓ అద్భుతమైన నిర్మాణం. మనుష్యులు ఎన్నో పరిశోధనలు చేస్తూంటారు. వాటిలో విజయాలు, అపజయాలు ఉంటాయి. దేవుడు చేసిన క్రియలు మనుష్యులు చేయలేరు. మనం మన శరీరంలో ఏ భాగం కూడా తయారు చేయలేకపోతున్నాం.. కాని, ఆయన చేతి పనుల మీద మనకి అధికారమిచ్చారని పరిశుద్ధ గ్రంథం చెప్పుటను బట్టి భవిష్యత్తులో కొన్నిటిని తయారుచేసుకోగలమని భావిస్తున్నాం. ఇప్పుడు కొన్నివిషయాల్లో మాత్రం మరో శరీరంలో ఉన్నవాటిని ఉపయోగించుకొంటున్నారు. అలాగే కృత్రిమంగా ఎన్నో చేస్తున్నారేగాని శరీరంలో ఏ అవయవాలు సంపూర్ణంగా తయారుచేసే మేథస్సు మనకు ఇప్పటికి లేదన్నది జగమెరిగిన సత్యం. మన శరీరంలో రక్తం దగ్గరనుంచి వెంట్రుకను కూడా తయారుచేయలేకపోతున్నాం. ఎందుకంటే అవి దేవాదిదేవుడు మాత్రమే చేయగలరు కాబట్టి. దేవుడు భూమి పుట్టిన దగ్గరనుండి ఇప్పటివరకు కొన్ని కోట్లమందిని తయారు చేసారు. మన తరంలోనే 700 కోట్ల పైగానే జనాభా ఉన్నారని అంచనా. వారిలో వందశాతం ఒకరిని పోలి మరొకరుండరు. రూపంలో కొన్ని పోలికలు కలిసినా కలవనివి అనేకం. కాబట్టే పోలీసులు నేరస్థున్ని పట్టుకోవడానికి వాటిని ఉపయోగించుకుంటారు. వ్రేలిముద్రల్లో తేడాలను గురించి అందరికీ తెలుసు. దేవుడు చేసిన శరీరంలోగల అవయవాల విలువను మనము లెక్కకట్టలేం. అందుక్కారణం అవి యే ఫ్యాక్టరీలోను తయారయ్యేవిగావు. అందువల్లే వాటిని మనం బ్లడ్ బ్యాంక్, కిడ్నీ బ్యాంక్, ఐ బ్యాంక్ ఇలా అనేక రకాలుగా భద్రపరుస్తున్నారు. దీన్ని బట్టి దేవుని మేథస్సు, జ్ఞానం అద్వితీయమని గుర్తించాలి. అందుకు సాక్ష్యంగా దేవుని దృష్టిలో ఓ చిన్న సంగతిని చెబుతున్నా.. వరుసగా ఓ వెయ్యి మందికి పేర్లు వరుసగా పెట్టమంటే ఓ పేరు రెండవసారి రాకుండా పెట్టుట అసాధ్యం. కావాలంటే ప్రయత్నించి చూడండి. అదే దేవుడైతే? ఆలోచించండి! పరిశుద్ధ గ్రంథంలో ఈ వాక్యం చదవండి...

**మీ కన్నులు పైకెత్తి చూడుడి వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటికన్నిటికి పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధికశక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను ఆయన యొక్కటియైనను విడిచిపెట్టడు.** ★

తొలి మానవుడైన ఆదాము ఆ విధంగానే భూజంతువులకన్నిటికి పేర్లు పెట్టినట్లు పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. దేవుని సహవాసం పాపం చేసి వీడుటవల్ల అట్టి భాగ్యం మనుషులకు లేకుండా పోయిందని మనం నమ్ముతున్నాం. అనంత జ్ఞానియైన దేవుడు ప్రతీ మనిషిని చేసిన విధానం ఎంతో అద్భుతం, కాదనగలవారెవరు? కాబట్టే మనిషి చనిపోయిన తరువాత ఆ మనిషి తాలూక అవయవాలు దానం చేయమని ప్రకటనలు ఇస్తున్నారు. కారణం శరీరంలో ప్రతి అవయవం అంత విలువైనది. దేవుడు చేసారు కాబట్టే ఆ విలువ. మనుష్యులు చేసిన ప్రతి వస్తువుకు ఈ రోజున్న రేటు రేపుండదు. సెల్‌ఫోన్నే తీసుకుంటే, కొన్ని సంవత్సరాల క్రితం ధనికులు మాత్రమే ఉపయోగించే విలాసవంతమైన పరికరం. ఇప్పుడు ప్రతి ఒక్కరిదగ్గర చూస్తున్నాం. ప్రతి చిన్న విషయానికి సెల్‌ఫోనే. అంటే జ్ఞానాభివృద్ధి అయ్యేకొలది పరికరాల విలువ పడిపోతుంది. కాని దేవుని జ్ఞానం అలాంటిది కాదు. ఎల్లప్పుడూ విలువైనదే. అలాగే మనం కూడా దేవునిలో విలువగలవారిగా గుర్తించబడుతున్నాం. తద్వారా మన మహిమ రెట్టింపవుతుంది.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

GOOD NEWS

**For those who wants to study MBBS (MD) in Abroad**

**Course :** 6 Years

**University tuition fees :** ₹ 18 Lakhs
(can be paid on installments)

**Consultancy Service charge ₹ 50,000 only**

Admission Letters, Visa, Medical, Embassy, Ministry of external affairs, Documentation works and Flight ticket : ₹ 1,00,000

Please contact for immediate Admission and more details :
M.Joshua & Danielson
+91 9866 060 731, 7680866877

**New Hope Educational Consultancy**
**Address : Deepthisree Nagar, Madinaguda, Hyderabad.**

# తెలియని దేవుడు



డా.పి.బి.మనోహర్
తెనాలి

**పౌ**లు అరేయొపగు మధ్య నిలిచి చెప్పినదేమనగా ఏథెన్సువారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతాభక్తిగలవారై యున్నట్లు నాకు కనబడుచున్నది. నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దాని మీద – తెలియబడని దేవునికి అని వ్రాయబడి యున్నది. కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తి కలిగి యున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను. – అపొ.కా. 17:22,23.

చాలామంది తాము ఏమి చేయుచున్నారో తెలియకుండా చేస్తున్నారు. ఎన్నికల సమయములో తాము ఓటు వేసే అభ్యర్థి ఎవరో తెలియకపోయిననూ అతనిని తమ నాయకునిగా ఎన్నుకొంటారు. అటువంటి విచిత్రమైన విషయము 1883లో న్యూజెర్సీలోని అలెన్ టౌన్‌లో జరిగింది. ఒక చెక్క బొమ్మను బరిలో నిలబెట్టి అబ్నేర్ రాబిన్స్ అనే పేరుతో నామినేషన్ వేసారు. తన సమీప ప్రత్యర్థి కంటే ఈ బొమ్మకు 7 ఓట్ల మెజార్టీ వచ్చినది.

1938లో విల్టన్ నగరమునకు (వాషింగ్‌టన్ జిల్లా) మేయర్‌గా రిపబ్లిక్ పార్టీ అధ్యక్షునిగా బోస్టన్ కుర్టిస్ అనే వ్యక్తి నామినేషన్ సమర్పించాడు. ఆ నగర్ మేయర్ ప్రజలు ఎవరికి ఓటు వేస్తున్నారు అని తెలియకుండానే వారికి ఓటు వేస్తున్నారని నిరూపించుటకు తన గాడిదను కుర్టిస్ అనే పేరుతో నామినేషన్ వేసాడు. మేయర్ అంచనాను నిజము చేస్తూ ఆ గాడిద పోటీలో గెలిచింది. నేడుకూడ అనేకమంది సృష్టికర్తను పూజించుట మాని సృష్టిని అనగా జంతువులను, పాములను, మనుషులు చేసిన శిల్పములను ఆరాధించుట ఎంతో విచారకరమైన విషయము. ఏథెన్సు నగరములోని అత్యంత విజ్ఞానవంతులైన గ్రీకు ప్రజలు ఒక బలిపీఠమును కట్టారు. ఆ బలిపీఠమునకు తెలియబడని దేవునికి అని నామకరణము చేసారు. పౌలు భక్తుడు వారిని చూచి వారి అవివేకమునకు బాధపడి నిజమైన దేవుడు ఎవరో వారికి తెలియజేసాడు. మృతులలో నుండి యేసు ప్రభువు సజీవుడుగా లేచినందువలన ఆయన మాత్రమే పూజనీయుడు.

# వదరుబోతుల అజ్ఞానపు సవాళ్లు!

■ పరిశుద్ధ గ్రంథంలో తప్పుల్ని ఎవరైనా చూపితే...! వారి మతంలోకి మారిపోతాం! ***ఇదో అజ్ఞానపు సవాల్!! అలా వారి మతంలోకి మారడమేంటి? విచిత్రంగాకపోతేనూ!!!***

■ పరిశుద్ధ గ్రంథంలో తప్పు చూపలేకపోతే హిందూ మతాన్ని వదలి రావాలి.. నేనే నీకు బాప్తిస్మమిస్తా! ***ఇలా అవతలివారిని పిలవడమేంటి? యేసు చెప్పింది ఇలాగేనా?!***

■ క్రైస్తవ బోధకులముసుగున ఇలాంటి అజ్ఞానంతో కూడిన చౌకబారు మాటలతో తెలుగు రాష్ట్రాల్లోనున్న ప్రజల మధ్య విద్వేషాలు రేపేందుకు తయారైన వదరుబోతులు ఎక్కువగానే కనబడుతున్నారు. ***అలాంటివారంతా సమాజంలో సువార్త చేయడం మానేసి(?) ఓ గదిలో కూర్చొని మాట్లాడి తద్వారా సోషల్ మీడియాలో కనబడ్డమే ధ్యేయంగా పెట్టుకున్నవారు! అలాంటి వదరుబోతులు తమలాంటి దుందుడుకు స్వభావంగల మరికొందరిని పోగేసుకొని వారికి తెలియకుండానే వారి సొమ్ములు కొల్లగొడుతూ విలాసాలు వెలగబెడుతూ తమ పబ్బం గడుపుకునేవారిగానే కనబడుతున్నారు. అవునో కాదో మీరూ ఆలోచించండి!!***

ఇంతకూ పరిశుద్ధ గ్రంథంలో తప్పులుంటే(!) హిందూ మతంలోకే ఎందుకెళ్లాళి? అదే సరైనదా? మరింకేమతమూ పనికి రాదా? ఆలోచించాలి! తమ గ్రంథంలో తప్పులుంటే.. అది సమాజ హితవుకోరకుంటే.. ఇప్పటి మన పరిస్థితులకు ఏమాత్రం పొసగని విషయాల్ని అది ప్రభోదిస్తుంటే.. అలాంటి దాన్ని వీడితే ఓ అర్థముంటుందిగాని, ఆ వెంటనే ఏదీ పరీక్షించకుండా తనిష్టానుసారం మరో మతాన్ని స్వీకరిస్తాననుట హాస్యాస్పదం. ఎందుకంటే మరి ఆ మతంలో తప్పొప్పులను చూడాల్సిన పనిలేదా? అందులోను పైన చెప్పబడినవేగాక మరికొన్ని సమాజ హితవు కానివి ఉంటే? దాన్నీ విడిచిపెట్టేస్తారా? అలా ఎన్ని విడిచిపెడతారు.. మరెన్నింటిలో చేర్తారు? ఆలోచించాలి!

తమ గ్రంథంలో ఎవరు ఎన్ని తప్పులు పట్టినా లేక ప్రశ్నలు లేవనెత్తినా వాటికి సమాధానం చెప్పగలిగే విధంగా ఆ యా గ్రంథాలున్నాయా లేవా అన్నది పరీక్షించాలి. ఉంటే తగురీతిన సమాధానాలివ్వాలి. అంతేగాని నోటి దురుసుతో విపరీత ధోరణులు కనబరిస్తే ఆ గ్రంథం విలువ పెరుగుతుందా? సాత్వికంతో సమాధానాలిస్తే పెరుగుతుందా? హేతువడుగు 'ప్రతివానికి' సాత్వికంతో సమాధానాలిమ్మని పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుని వాక్యం చెబుతుంటే దాన్ని తోసిరాజని 'తమిష్టానుసారం' వదరుబోతులు మాట్లాడేట్లు మాట్లాడుట క్రైస్తవులనిపించుకొంటున్న వారికి తగునా అన్నదే ప్రశ్న!

ఆధ్యాత్మికత అంటేనే ప్రేమ. అది ఏకోశానా కనబడక డంబంగా మాట్లాడుతున్నవారు, ఆడంబర జీవనానికై సమాజానికి పనికిరాని సంగతులను చెబుతూ అవిష్టపడేవారిని నిలువునా దోచేస్తూ ఆస్తులు పోగేసుకున్నవారు ఆధ్యాత్మికులు కారు.. కాలేరు. ఇది సామాన్యులు సహితం ఎరిగింది. బోధకుల ముసుగులో 'తమ మందని' పెంచుకొంటూ, వారి సొమ్ములతో జీవనోపాధి గడుపుతూ.. దుర్భర సాక్ష్యాలతో బతుకీడుస్తున్నవారుండుట కడు విడ్డూరం. సమాజానికి అలాంటివారి పీడ పోవాలంటే.. విశ్వాసులు.. భక్తులు పేరేదైతేనేం.. వారందరూ జాగూరూకులై ఉండాలన్నది అనుభవజ్ఞులైన అనేకుల మాటల్లోగల భావం. దాన్నే మీకిలా తెలుపుతున్నా.. అవునోకాదో ఆలోచించండి..!

– బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.

● యేసు అంటే ఖాళీ సిలువేనా? (అది చెక్కో లేక ఇనుపముక్కో స్తోమతుంటే వెండి బంగారాలో అవచ్చుగాక!)

● పరిశుద్ధాత్మ అంటే పావురం (పక్షి) అని చూపుతూ చెప్పే దౌర్భాగ్యపు బోధలు ఇంకెంతకాలం? బోధకులారా మీరు మారరా? విశ్వాసుల్ని మారనివ్వరా?

**యేసుక్రీస్తుని కలిగున్నవారిని ఎవరూ మోసగించలేరు! వారు ఎవర్నీ మోసం చేయరు!!**

**..అవునా? కాదా? ఆలోచించాలి!** – బ్రదర్ వైకెయార్, హోలీ బైబ్లిసిస్ట్.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

- మానవుడి జీర్ణవ్యవస్థలోని ఏ భాగంలో ఆహారం పెరాస్టాలిటిక్ ,చలనాలను చూపుతుంది? 'ఆహారవాహిక'.
- జీర్ణాశయం స్రవించిన జఠరరసంలో ఉండేముఖ్యమైన పదార్థాలు... హైడ్రోక్లోరిక్‌ఆమ్లం, ఎంజైములు.
- జీర్ణాశయంలో స్రవించిన ఏ రకమైన ఆమ్లం పెప్సినోజెన్ అనే రసాయనాన్ని పెప్సిన్‌గా మార్చడమేకాకుండా బ్యాక్టీరియాలను సంహరిస్తుంది 'హైడ్రోక్లోరిక్ ఆమ్లం.

## రాజ్యాంగం

- ప్రజల అవసరాలు తీరుస్తూ, సౌకర్యాలుకల్పిస్తూ, అధికారం కలిగి ఉన్న
- బాధ్యత గల వ్యక్తులతో కూడినదే ప్రభుత్వం.
  దేశంలోని పౌరులు తమ నచ్చిన మతాన్ని అనుసరించవచ్చు ఈ
- హక్కును మత స్వాతంత్ర్యపు హక్కు అంటారు.
- జనవరి 26న గణతంత్ర దానోత్సవాన్ని జరుపుకుంటారు.
- వేదకాలం తరవాత సమాజంలో జరిగిన మార్పు - సంస్కృతభాషలో ఇతిహాసాలు,ఉపనిషత్తులు, పురాణాలు రాయడం.

## భారతీయం

- ఔరంగజేబు రచించిన గ్రంథం రభిత్-ఇ-ఆలంఫీర్
- 1582లో అక్బరు స్థాపించిన నూతన మతతత్వం దీన్-ఇ-ఇలాహి
- ఔరంగజేబు చేతిలో మరణించిన శివాజి కుమారుడు శంభూజీ
- నవరత్నాలు మొఘల్ సామ్రాజ్యానికి సంబందించిన చక్రవర్తి అక్బర్ కాలంలో ఉండేవాడు
- తబాకత్-ఇ-అక్బర్‌ని రచించినది నిజాముద్దీన్ అహమ్మద్

## జి.కె.

- వింద్య, సాత్పూర పర్వతాలకు దక్షిణం వైపు దక్కను పీఠభూమి ఉంది.
- శివాజీ క్రీ.శ. 1680 సంవత్సరంలో మరణించాడు
- భాతదేశంలో పొడిగా ఉండే వేడిగాలులు ' మే నెలలో వీస్తాయి'.
- కర్ణాటకలోని కోలారు, హట్టి గనులు 'బంగారం'నకు ప్రసిద్ధి.
- హరప్పా నాగరికత ప్రజలు ఇళ్లు కట్టడానికి కాల్చిన ఇటుకలను, సున్నమును ఉపయోగించారు.


2018 జూలై 16-31 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 

ప్రభువైన యేసుక్రీస్తు కృపవల్ల దేవుని ప్రేమ పొంది పరిశుద్ధాత్మునితో అన్యోన్య సహవాసం చేస్తూ..
12యేండ్లు ముగించుకొని 13వ, యేట ప్రవేశిస్తోంది 'క్రైస్తవనాడు'. ఈ సందర్భానా దేవునికి స్తోత్రం.. పాఠకులకు మా వందనాలు!

## 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభించబడినప్పటినుంచి సంచలనాలకు వేదికైంది!

**ప్రచురించబడిన అనేక శీర్షికలు మరనేకుల్ని పురిగొల్పాయి.. తప్పులూ దిద్ది సరిచేసాయి.**
**దుర్బోధకుల బోధల్ని బట్టబయలు చేసాయి. కువిమర్శకుల నోళ్లను మూయించాయి.**
**పరిశుద్ధ గ్రంథ విశేషాలను తిరిగి ప్రశ్నింపజాలని రీతిన ప్రచురించింది.**
**సత్యమేంటో నిర్ద్వంద్వంగా నిరూపించింది.. నిరూపిస్తూనే ఉంటుంది.**

ఇలా వివరింపజాలనన్ని సంచలనాలను కలిగుందీ మన 'క్రైస్తవనాడు' అని అనేకులయొద్ద పొందిన సాక్ష్యం మా హృదయాల్లో భద్రపరచుకున్నాం. అందుకు దేవునికి స్తోత్రం !
ఇట్టి సేవలో తమ రచనలతో.. ప్రార్థనా సహకారాలతో.. హార్థికంగా.. ఆర్థికంగా సహకరిస్తూ.. మరింత ఘనంగా ముందుకు సాగాలని ఎల్లవేళలా మమ్మల్ని బలపరుస్తూ.. మేమూ ఉన్నాం అని మాకు భరోసానిస్తూ.. దీవెనలందిస్తున్న వీరందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. - బ్రదర్ వై.కనకరాజు మరియు కుటుంబీకులు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.


రెవ.ఎ.ఎం.అబ్రహాము
సంగారెడ్డి, తెలంగాణ.


డా.జాయ్ చెరియన్
హైద్రాబాద్


డా.నిరీక్షణ కె. కంచర్ల
హైద్రాబాద్



బ్రదర్ జోషి
హైద్రాబాద్


రెవ.డా.ధనరాజు కోట
హైద్రాబాద్



రెవ.డా.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్


రెవ.రేచల్ ఆలీస్ ఫిల్‌బర్ట్
సంగారెడ్డి, తెలంగాణ.


బిషప్ ఎం.ఎ.పాల్
విశాఖపట్నం


బిషప్ జాన్ దేవదాస్
హైద్రాబాద్



రెవ.డి.ఎస్.ఎన్.రాజు
గాజువాక, విశాఖపట్నం.


డా.లూక్
విశాఖపట్నం



డా.పి.బి.మనోహర్
తెనాలి


శ్రీమతి వివేకవతి జో.
విజయనగరం


బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల
విజయనగరం


రెవ.ఎం.ఎ.నాయుడు
విజయనగరం



బ్రదర్ పి.ఇమ్మానుయేల్
విశాఖపట్నం


ప్రొ.శామ్ కుమార్
విశాఖపట్నం


బ్రదర్ చిట్టిబాబు
విశాఖపట్నం


రెవ.డా.భాస్కరరాజు
విశాఖపట్నం


కీ॥శే॥ జి.ప్రకాశ్‌బాబు
విశాఖపట్నం


రెవ.వి.కుమార్ దాస్
విశాఖపట్నం


పాస్టర్ శివ శంకర్
లాజరస్ విశాఖపట్నం


బ్రదర్ మూర్తి జేమ్స్
విశాఖపట్నం


బ్రదర్ డి.వి.ఎస్.ప్రకాశ్
అనకాపల్లి


బ్రదర్ శామ్యూల్ రాజు
విశాఖపట్నం



బ్రదర్ యం.రాము
తుని


బ్రదర్ వై.లీలా రవిరాజు
విశాఖపట్నం


బ్రదర్ వై.ధనరాజు
విశాఖపట్నం

# ప్రకటన గ్రంథము 10

**'ప్రకటన గ్రంథం' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



**తె**లంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు – **ఎడిటర్.**

4వ అధ్యాయము

ప్రకటన 1:19లో చెప్పబడిన ప్రకారము యోహాను, యేసుక్రీస్తును 1వ అధ్యాయములో చూచాడు కనుక చూచిన వాటిని మొదటి అధ్యాయములో వ్రాసాడు మరియు 1:19లో చెప్పబడినట్లు అనాడు ఉన్న 7 సంఘములను గురించి 2, 3 అధ్యాయములలో వ్రాసాడు మరియు 1:19 ప్రకారము వీటి వెంట కలుగబోవు వాటిని అనగా సంఘము యొక్క యుగము తరువాత కలుగబోవు వాటిని కూడ యేసుక్రీస్తు యోహానుతో చెప్పియున్నాడు. అనగా సంఘము పరలోకమునకు ఆరోహణమైన పిమ్మట సంభవించువాటిని గురించి వ్రాయుమని ప్రభువు చెప్పి యున్నాడు. కనుక యేసుక్రీస్తు మాటలకు లోబడి యోహాను సంఘము పరలోక ఆరోహణమైన పిమ్మట ఏమేమి సంభవించునో వాటిని 4వ అధ్యాయము నుండి 22:5 వరకు వ్రాసియున్నాడు.

4:1 వచనములో "ఈ సంగతులు జరిగిన తరువాత" అను మాట చదువుచున్నాము. అనగా సంఘము యొక్క కాల అంతములో అని అర్థము.

4:1 ప్రకారము సంఘము పరలోకమునకు ఆరోహణమగును మరియు పరలోకమందు ఒక తలుపు తెరువబడియుండెను అని కూడ 4:1లో చదువుచున్నాము. అనగా సంఘము పరలోకములోనికి ప్రవేశించుటకు ఈ తలుపు నిజముగా తెరువబడెను అని అర్థము. యోహాను ఒక క్రమము చొప్పున ప్రకటన గ్రంథము వ్రాయచున్నట్లు "ఈ సంగతులు జరిగిన తరువాత" అను మాటలు మనకు తెలియచేయుచున్నవి. 4:1నందు పరలోకము తెరువబడుననియు మరియు ఆ సమయమున సంఘము ఆరోహణమై పరలోక ప్రవేశము చేయుననుటకు ఈ క్రింది కారణములు బుజువు పరచగలవు.

1) ప్రకటన 2 మరియు 3 అధ్యాయములు సంఘము యొక్క కాలమై యున్నది. సంఘమునకు కావలసిన సందేశములను దేవుడు ఈ అధ్యాయములలో వ్రాయించియున్నాడు. ఈ 2 మరియు 3 అధ్యాయముల పిమ్మట చివరి అధ్యాయము వరకు అనగా 22వ అధ్యాయము 5వ వచనము వరకు సంఘము అను మాట ప్రకటన గ్రంథము నందు ఎక్కడ కూడ వ్రాయబడలేదు. అనగా 2,3 అధ్యాయముల తరువాత సంఘము భూమిపై లేదు కనుక పరలోక ప్రవేశము చేసినదని ఒక బుజువు ఇందులో కనబడుచున్నది. అదే సమయమున సంఘము లేక సంఘములు అను మాట 1 నుండి 3 అధ్యాయములలో 19 పర్యాయములు వ్రాయబడియున్నది.

4:1 నుండి 22:5 వరకు అనగా కలుగబోవు వాటిని యోహాను ఆనాడు ఉన్నవాటిని అనగా వ్రాసిన తరువాత ప్రకటన గ్రంథము యొక్క ముగింపు మాటలను 22:6–21 నందు వ్రాయునపుడు సంఘము అను మాట తిరిగి పేర్కొనబడుట మనము గమనించగలము.

2) 4.1. నందు సంఘము పరలోకమునకు ప్రవేశించిన తరువాత 24 గురు పెద్దలు తెల్లని వస్త్రములను ధరించుకొని తమ తలల మీద సువర్ణ కిరీటములను పెట్టుకొని తమ తమ సింహాసనములపై కూర్చునియుండుట 4:4 నందు చదువగలము. ఈ 24 పెద్దలు సంఘము యొక్క ప్రతినిధులై యున్నారు. వీరి గురించి "పెద్దలు" అని చెప్పబడియున్నది. అనగా వీరు దూతలు కారు. వారు సింహాసనములపై కూర్చునియున్నారు మరియు సువర్ణ కిరీటములను పెట్టుకొనియున్నారు. ప్రకటన గ్రంథమందు ఎక్కడ కూడ దూతలు సింహాసనములపై కూర్చుని యుండుట కాని కిరీటములను ధరించుకొనియున్నట్లుగా గాని వ్రాయబడలేదు దూతలు కిరీటములను ధరించుకొనియున్నట్లుగా గాని యెషయా 14:12–14 మరియు కొలస్సీ1:16లో చూడగలము. కనుక ఈ 24గురు పెద్దలు దూతలు కారు సంఘము యొక్క ప్రతినిధులు అనగా మానవులు 4:2–4 నందు ఈ పెద్దలు పరలోకమందు ఉన్నారు. అనగా వీరుభూమిపై నుండి పరలోకమునకు ప్రవేశించినవారు. అనగా 4:1నందు సంఘము పరలోకమునకు ఆరోహణమైనపుడు, సంఘము నందు వీరును ఉండి పరలోకమునకు ప్రవేశించారని అర్థము. కనుక 4:1 నందు వ్రాయబడిన మాటలు సంఘము పరలోక ఆరోహణమునకు చెందినవని గ్రహించగలము.

3) 4:4 నందున్న 24గురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొనియున్నారు. ఈ తెల్లని వస్త్రములు క్రీస్తు కలిగి యున్నట్లగాను మరియు పరిశుద్ధులు కూడ కలిగి యుందురని ప్రకటన గ్రంథములో చదువగలము (3:5, 3:18, 6:11, 7:9, 7:13, 15:6, 19:8, 19:14). కనుక పెద్దలు అనగా వారు మానవులే కాని దూతలు కారు కనుక 4:1 ప్రకారము పెద్దలు సంఘముతో కూడ పరలోకమునకు ప్రవేశించియున్నారు కనుక 4:1 నందు వ్రాయబడిన మాటలు సంఘము పరలోకమునకు ఆరోహణమగుట సూచించుచున్నవి.

4) 1:1, 5:5–7, 7:13–15, 19:10, 22:8–9 నందు ఒక వ్యక్తి ప్రకటన గ్రంథమును యోహానునకు బయలు పరచుట మనము చూడగలము. ఈ వ్యక్తి దూత అని 1:1 నందుచూడగలము. ఇచ్చట ఈ మాట దూత అనగా దేవుని సందేశము తెలియచేయుమానవుడై యున్నాడు. ఇతడు పరలోకమందున్న ఇప్పటి దూతలలో ఒక దూత కాదు. ఎందు చేతననగా ఆ దూత తాను యోహాను వంటి మానవుడనని తానే చెప్పుకొనుట గమనించగలము (22:8–9). అనగా ప్రకటన గ్రంథమును యోహానునకు బయలుపరచుచున్న వ్యక్తి మనము ఊహించు రీతిగా ఉన్న దూత కాదు. అతడు పెద్దలలో ఒకడు అనగా మానవుడు. అదే విధముగా 2, 3 అధ్యాయములలో 7 సంఘపు దూతలు అను మాటలు చదువగలము. అనగా వీరు నేడు పరలోకమందున్న దూతలు కారు వారు సంఘకాపరులు అనగా మానవులు కనుక 4:4 నందు పెద్దలు పరలోకమందు ఉండుట అనగా మానవులు పరలోకమందు ఉన్నారు. అనగా సంఘముతో కూడ పరలోకమునకు ప్రవేశించిరి. అందుచే 4:4 నకు ముందుగా వ్రాయబడిన మాటలు అనగా 4:1నందు వ్రాయబడిన మాటలు సంఘము పరలోకమునకు ప్రవేశించుటను తెలియచేయుచున్నదని ఒక బుజువును మనము చూడగలము.

4:1 నందు "పరలోకమందు ఒక తలుపు తెరువబడి యుండెను" అనగా పరలోకమందు నిజముగా ఒకతలుపు తెరువబడియుండెను అని గ్రహించాలి. 4:1 నందు "నేను మొదట వినిన స్వరము బూర ధ్వని వలె నాతో మాటలాడగా వింటిని" అని చదువుచున్నాము. ఈ మొదటి యేసుక్రీస్తు స్వరమును ప్రకటన 1:10–12 మరియు 1:17–20 నందు చదువగలము. 4:1 నందు ఆ స్వరము "ఇక్కడికి ఎక్కి రమ్ము" చెప్పుట గమనించగలము. అనగా దేవుని సంఘము పరలోకమునకు ప్రవేశించును అని గ్రహించాలి. అట్టి సమయమున యోహాను కూడ పరలోకమునకు రూపాంతరము ద్వార మహిమ శరీరమును పొందుకొని పరలోకమునకు ప్రవేశించును (4:2). ఇట్లు రూపాంతరము ద్వార మహిమ శరీరమును మొట్ట మొదట యేసుక్రీస్తు పొందుకొనియున్నాడు. ఆ తరువాత ప్రభువు పరలోకమునకు ఆరోహణమయ్యెను (మార్కు 16) పాత నిబంధన గ్రంథములో ఇద్దరు వ్యక్తులు కూడ పరలోకమునకు ఆరోహణమయినారు. కాని వారు మానవుని సశరీరముతోనే పరలోకమునకు ఆరోహణమయియున్నారు. అందులో మొదటి వ్యక్తి హానోకు (ఆది 5:24, హెబ్రీ 11:5, జెకార్యా 4:14, ప్రకటన11). రెండవ వ్యక్తి ఏలీయా (2 రాజులు 2:11, జెకార్యా 4:14, మలాకీ 4:5–6 ప్రకటన 11).

4:1 లో "ఇక మీదట జరుగవలసినవి వాటిని నీకు కనుపరచెదను" అని చదువుచున్నాము అనగా దేవుని సంఘము విశ్వాసులు పునరుత్థానము లేక రూపాంతరము ద్వార యేసుక్రీస్తు వలె మహిమ శరీరమును పొందుకొని పరలోకమునకు ప్రవేశించిన తరువాత ఏమేమి సంభవించునో వాటిని నీకు కనుపరచెదను అని దేవుడు యోహాను తో చెప్పుచున్నాడు. 4:1లో చెప్పబడినట్లుగానే దేవుడు ఆ తరువాత జరుగవలసిన వాటిని, అనగా పరలోకములో జరుగవలసిన వాటిని, భూమి మీద జరుగవలసిన వాటిని, నరకమందు జరుగవలసిన వాటిని దేవుడు ప్రకటన 6వ అధ్యాయమునుండి 22 అధ్యాయము వరకు యోహానునకు కనుపరచెను.

4:1లో వ్రాయబడినట్లుగా "ఇక మీదట జరుగవలసినవి" సంగ్రహముగా క్రింది విధముగా ఉన్నవి.

1. మొదటి ముద్ర విప్పబడుట అనగా అంత్య క్రీస్తు బయలు దేరుట (6:1).
2. రెండవ ముద్ర విప్పబడుట అనగా యుద్ధములు (6:3–4).
3. మూడవ ముద్ర విప్పబడుట అనగా కరవు (6:5–6)
4. నాల్గవ ముద్ర విప్పబడుట అనగా మరణము మరియు పాతాళము (6:7–8)
5. ఐదవ ముద్ర విప్పబడుట అనగా మొదటి హత సాక్షులు (6:9–11)
6. ఆరవ ముద్ర విప్పబడుట అనగా దేవుని ఉగ్రత (6:12–17)
7. 144000 మంది యూదులు ముద్రింపబడుట (7:1–8) అనగా కాపాడబడుట
8. శ్రమల కాలములో హత సాక్షులుగా చంపబడ్డవారు దేవుని ఆరాధించుట (7:917).
9. ఏడవ ముద్ర విప్పబడుట అనగా పరలోకమందు నిశ్శబ్దము (8:1).

10 ఏడుగురు దూతలు 7 బూరలు పొందుకొనుట (8:2)

11. యాజకత్వము చేయుచున్న దూత పరిచర్య చేయుట (8:3–5)
12. ఏడుగురు దూతలు తమ బూరలను ఊదుటకు సిద్ధపడుట (8:6)
13. మొదటి బూర : వడగండ్లు, అగ్ని రక్తము (8:7)
14. రెండవ బూర : సముద్రము రక్తముగా మార్చబడుట (8:8–9)
15. మూడవ బూర : నీళ్లు చేదగుట (8:10–11)
16. నాల్గవ బూర : సూర్య, చంద్ర, నక్షత్రములలో చీకటి (8:12)
17. ఆకాశమధ్యమున ఎగురుచున్న పక్షిరాజు (దూత) ఇక ముందు ముగ్గురు దూతలు ఊదబోవుటను బట్టి భూనివాసులకు శ్రమలు (అయ్యో, అయ్యో, అయ్యో) కలుగునని ప్రకటించుట (8:13).
18. అయిదవ దూత (మొదటి అయ్యో) అగాథమునుండి దయ్యములు బయటుదేరుట మానవులను బాధించుట (9:1–12).
19. ఆరవ దూత 20 కోట్ల దయ్యములుభూమిపైనున్న మూడవ భాగము మనుష్యులను సంహరించుట (9:13–21) అనగా రెండవ అయ్యో
20. దేవుని ఆలయము మరియు పరిశుద్ధ పట్టణము అపవిత్రపరచబడుట (11:1–2).
21. ఇద్దరు సాక్షులు భూమిపై కనబడుట (11:3–12).
22. యెరూషలేము పట్టణములో మహా భూకంపము (11:13)
23. ఏడవ బూర : ప్రకటనలు (11:15–18) సాతానుడు పరలోకమునుండి భూమిపై పడద్రోయబడుట అనగా చివరి 31/2 సంవత్సరములు అతడు మానవులను సంహరించుట ఇది మూడో అయ్యో.
24. పరలోకమందు దేవుని ఆలయము తెరువబడుట (11:19).
25. సూర్యుని ధరించిన స్త్రీ ప్రసవ వేదన పడుట (121:2) అనగా ఇశ్రాయేలు ప్రజలకు శ్రమలు.
26. ఎఱ్ఱని మహా ఘటసర్పము మగ శిశువును (12:3–4) మ్రింగివేయుటకు నిలబడుట
27. మగ శిశువు దేవుని యొద్దకు కొనిపోబడుట (12:5) మగ శిశువు అనగా 144000 మంది ఇశ్రాయేలీయులు.

**(11వ భాగం తదుపరి 'క్రైస్తవనాడు'లో)**

**డా.జాయ్ చెరియన్ (ఫౌండర్ : యు.పి.ఎఫ్. హైద్రాబాద్) రచించిన 'హృదయపరీక్ష' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను పాఠకులకు అందించాము. 2018 జూన్ 1-15 నుంచి వారు వ్రాసిన '1000 దేవుని వాగ్దానములు' పుస్తకంలోని ఆర్టికల్స్‌ను అందిస్తున్నాం. చదవండి.. మీ స్పందనలూ తెలపండి. విశ్వాసులు బలపడేందుకు ఈ ఆర్టికల్స్ తోడ్పడగలవని భావిస్తున్నాం. డా. జాయ్‌చెరియన్ గారు 'క్రైస్తవనాడు'కు అందిస్తున్న ప్రార్థనా సహకారములను బట్టి ఈ సందర్భానా వారికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నాం**

**- బ్రదర్ వైకెయార్ కుటుంబం, తెలుగు రాష్ట్రాలు.**

# 8. నేను నిన్ను మరువను

## - యెషయా 49:15

**"స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా? వారైన మరచుదురు గాని నేను నిన్ను మరువను. చూడుము నా యరచేతులమీదనే నిన్ను చెక్కియున్నాను నీ ప్రాకారములు నిత్యము నా యెదుట నున్నవి."**

– యెషయా 49:15,16

అనేకమంది స్త్రీలు వారి పిల్లలను నిర్లక్ష్యము చేస్తారు. పాపము, దొంగతనము, దోపిడీ, నరహత్య చేయుటకు ప్రేరేపిస్తారు. వారి స్వార్థానికి, ధనసంపదకు పిల్లల భవిష్యత్తును బలి చేస్తారు. కొందరు స్త్రీలు వారి కడుపున పుట్టిన బిడ్డలను హత్య చేయుటకు కూడా వెనుకాడరు. అలా స్త్రీలు తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ మరచిపోతారు గాని నేను నిన్ను మరువను. నా అరచేతులమీద నిన్ను చెక్కుకున్నాను అని దేవుడు అంటున్నాడు.

**"యెహోవా మమ్మును మరచిపోలేదు ఆయన మమ్మునాశీర్వదించును ఆయన ఇశ్రాయేలీయుల నాశీర్వదించును అహరోను వంశస్థులనాశీర్వదించును పిన్నలనేమి పెద్దలనేమి తనయందు భయభక్తులు గలవారిని యెహోవా ఆశీర్వదించును. యెహోవా మిమ్మును మీ పిల్లలను వృద్ధిపొందించును."**

– కీర్తన 115:12–15

యెహోవా మిమ్మును మరువడు. తనయందు భయభక్తులు కలిగిఉంటే ఆయన మిమ్మును ఆశీర్వదిస్తాడు. మిమ్మును, మీ పిల్లలను వృద్ధిపొందిస్తాడు.

**"నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నేనెరుగుదును; నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరియెక్కువైనవని యెరుగుదును."** – ప్రకటన 2:19

దేవుడు నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును జ్ఞాపకము చేసికుంటాడు.

దేవుడు ఎందుకు మనలను జ్ఞాపకము చేసికుంటాడు? ఆయన మనలను తన రక్తముద్వారా కొనిన ఆయన సొత్తైన ప్రజలము.

**"మీరు విలువపెట్టి కొనబడినవారు గనుక మనుష్యులకు దాసులు కాకుడి."** – 1 కొరింథీ 7:23

**"రాహేలు తాను యాకోబునకు పిల్లలు కనకపోవుట చూచి తన అక్కయందు అసూయపడి యాకోబుతో – నాకు గర్భఫలము నిమ్ము; లేనియెడల నేను చచ్చెదననెను."** – ఆదికాం. 30:1

రాహేలు మాటలకు యాకోబు కోపగించుకొని **'నేను నీకు గర్భఫలమును ఇయ్యకపోయిన దేవునికి ప్రతిగా నున్నానా'** అంటాడు. అప్పుడు రాహేలు దేవునికి మనవి చేసికొంటుంది.

**"దేవుడు రాహేలును జ్ఞాపకము చేసికొని ఆమె మనవి విని ఆమె గర్భము తెరిచెను."**

– ఆదికాం. 30:22

ఆలాగునే హన్నా 'నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసికొని, నాకు మగపిల్లను దయచేసినయెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రతుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతును' అని దేవుని దగ్గర మ్రొక్కుబడి చేసికొంటుంది. "యెహోవా ఆమెను జ్ఞాపకము చేసికొనెను గనుక హన్నా గర్భము ధరించి దినములు నిండినప్పుడు ఒక కుమారుని కని – నేను యెహోవాకు మ్రొక్కుకొని వీనిని అడిగితిననుకొని వానికి సమూయేలను పేరు పెట్టెను." – 1 సమూ. 1:19,20

మనము ప్రత్యేకమైనవారము. ఆయన సంపాధ్యము. ఆయనచే ఏర్పరచుకొనబడినవారము గనుక ఆయన మనలను ఎన్నడు మరువడు. "ఇశ్రాయేలూ, నీవు నాకు సేవకుడవై యున్నావు నేను నిన్ను మరచిపోజాలను." – యెషయా 44:21

కావున నీవు కష్టము, బాధ, రోగము, శ్రమ, అవమానము, హింస, నష్టము, భయభీతుల్లో నిన్ను మరచిపోజాలనని దేవుడు ఉన్నాడని సంతోషించాలి.

"ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి." – ఫిలిప్పీ 4:4

"అంజారపు చెట్లు పూయకుండినను ద్రాక్ష చెట్లు ఫలింపకపోయినను ఒలీవచెట్లు కాపులేకయుండినను చేనిలోని పైరు పంటకు రాకపోయినను గొఱ్ఱెలు దొడ్డిలో లేకపోయినను సాలలో పశువులు లేకపోయినను నేను యెహోవాయందు ఆనందించెదను నా రక్షణకర్తయైన నా దేవునియందు నేను సంతోషించెదను. ప్రభువగు యెహోవాయే నాకు బలము ఆయన నా కాళ్లను లేడికాళ్లవలె చేయును ఉన్నత స్థలములమీద ఆయన నన్ను నడవచేయును." – హబక్కూకు 3:17–19

# 9.నేను నేనే మిమ్ము నోదార్చువాడను

## - యెషయా 51:12

**"నేను నేనే మిమ్ము నోదార్చువాడను చనిపోవు నరునికి తృణమాత్రుడగు నరునికి ఎందుకు భయపడుదువు?"** – యెషయా 51:12

'ఓదార్చువాడు' అనే దేవుని నామము ఇంతకు ముందు ధ్యానించాము. ఇప్పుడు 'నేను నేనే మిమ్ము నోదార్చువాడను' అనే దేవుని వాగ్దానము ధ్యానిస్తున్నాము. నేను నేనే మిమ్మును ఓదార్చువాడను అని దేవుడే అభయమిస్తున్నాడు. మన దు:ఖమును అంగలార్పును ఆయన నాట్యముగా మారుస్తాడు. దు:ఖమునకు ప్రతిగా సంతోషమిస్తాడు. నీ కన్నీళ్లను ఆనంద బాష్పభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును బూడిదెకు ప్రతిగా పూదండనిస్తాడు. ఆయన నీ మారా అనుభవమును మధురముగా మార్చగలడు. అది దేవునికే సాధ్యము. మనుష్యులు వచ్చే ఓదార్పు, ఆదరణ తాత్కాలికమైనవి. ఏదో కొద్ది సేపు సముదాయిస్తారు. కన్నీళ్లు తుడుస్తారు. తరువాత నిన్ను మరచిపోతారు. కాని దేవుడు నిన్ను ఎల్లవేళల్లో ఓదార్చే పరమతండ్రి. తల్లి మరచినా తండ్రి విడిచినా విడువని దేవుడు మరువని దేవుడు. దేవునికి స్తోత్రము!

**'నేను నేనే మిమ్మును ఓదార్చువాడను'** ఎంత మంచి వాగ్దానము! ఈ వాగ్దానము ధ్యానించినప్పుడు నేనెంతో ఆదరింపబడ్డాను. ఆత్మలో ఎంతో ఆనందించాను. దేవుని వాక్యము తేనెకంటెను జుంటి తేనెధారలకంటెను మధురమైనది. ఇప్పుడు మన మధ్యలో ఒక సహోదరి కన్నీటితో తన సాక్ష్యము పంచుకుంది. దేవుని సేవకురాలిగా నేను కొద్దిసేపు ఆదరించి ఓదార్చాను. కాని ఆమెను ఎల్లప్పుడు ఓదార్చేవాడు దేవుడే. ఆమె కన్నీటిని ఆనందముగా మారుస్తాడు.




**డా.జాయ్ చెరియన్**
**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**
రాం నగర్, (హైద్రాబాద్)

సహజముగా మనుష్యులందరు కష్టదినమున, దు:ఖదినములలో వారిని ఓదార్చేవారు కావాలని ఆశిస్తారు. భర్త ఓదార్చాలని భార్య ఎదురుచూస్తుంది. భార్య ఓదార్చాలని భర్త అనుకుంటాడు. మిమ్మును ఓదార్చే జీవిత భాగస్వామి మీకు లభిస్తే అది మీ అదృష్టము. అలాంటివారు చాలా అరుదుగా ఉంటారు. చాలా మట్టుకు వేధించే భర్తలు, గయ్యాళి భార్యలే ఉంటారు. పిల్లలయినా నెమ్మది నిస్తారేమోనంటే నెమ్మది ఉండదు. కని, పెంచి, కష్టపడి ప్రయోజకులను చేస్తే ఒంటరివారిని చేసి వెళ్లిపోతారు. కొంతమంది తలిదండ్రుల మాట వినకుండ పెడత్రోవలోకి వెళ్లిపోతారు. అటువంటి పిల్లలున్న తల్లిదండ్రుల మాట వినకుండ పెడత్రోవలోకి వెళ్లిపోతారు. అటువంటి పిల్లలున్న తల్లిదండ్రులకు నెమ్మది ఉంటుందా? పెళ్లి నూరేళ్లపంట అని సంతోషమిస్తుందని పెళ్లిపీటలమీద అనుకొని మురిసిపోతావు. కొన్ని సంవత్సరములు గడిచి ఇద్దరు బిడ్డలు పుట్టగానే భర్తకు నీమీద వెగటు పుట్టి ముఖము త్రిప్పుకుంటాడు. పరస్త్రీ వ్యామోహములో పడతాడు. పిల్లలను గూర్చిన చింతకూడ అతనికుండదు. నమ్ముకున్నవాడు ఒంటరిని చేసి దిక్కులేని దానిగా వదిలివేస్తే భవిష్యత్తునుగూర్చిన చింతతో ఓదార్పులేకుండా ఎంతో మంది స్త్రీలు కుమిలిపోతారు. అట్టివారందరికి ఈ రోజు దేవుడు శుభవాగ్దానము – 'నేను నేనే మిమ్ము నోదార్చువాడను.' చనిపోవు నరునికి తృణమాత్రుడగు నరునికి ఎందుకు భయపడుదువు, అంటున్నాడు. ప్రార్థన చేసి దేవుని ఓదార్పు పొందాలి.

ముఖ్యముగా స్త్రీలు కుటుంబ సమస్యలతో సతమతమవుతారు. కొందరికి భర్త వేధింపులయితే, మరికొందరికి అత్తమామల పోరు, కొందరికి పిల్లలతో వేధింపు. ఓదార్పు కొరకు పుట్టింటికి పోదామంటే అక్కడ బంధువులు చులకనగా చూస్తారు. స్నేహితులతో పంచుకందామంటే సిగ్గు అవమానముగా అనిపిస్తుంది. ఇంటిగుట్టు రచ్చ కీడ్చుతుందంటారు. ఇటువంటి స్త్రీలు తమ హృదయవేదన ఎవరికి చెప్పాలి. ఎక్కడ ఓదార్పు పొందాలి? గుండెలోనే బాధనంతా దాచుకొని వ్యాధిగ్రస్తులవుతున్నారు. ఇలాంటి స్త్రీలకు ఓదుర్పునిచ్చేది ప్రభువే. విరిగి నలిగిన హృదయముతో ప్రభువు పాదాలమీద పడాలి. ఓదార్చువాడైన ప్రభువు సన్నిధిలో నీ హృదయములోని బాధనంతా కుమ్మరించు. విరిగి నలిగిన హృదయమును ఆయన అలక్ష్యము చేయడు. నిన్ను ఓదార్చి ఆదరిస్తాడు. తన హస్తాలతో నీ కన్నీటిని తుడిచివేస్తాడు.

**"ప్రయాసపడి గాలివానచేత కొట్టబడి ఆదరణలేక యున్నదానా, నేను నీలాంజనములతో నీ కట్టడమును కట్టుదును నీలములతో నీ పునాదులను వేయుదును."**

– యెషయా 54:11

**"నీ దు:ఖదినములు సమాప్తములగును."**

– యెషయా 60:20

**"నా ప్రాణము మౌనముగా నుండక నిన్ను కీర్తించునట్లు నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు. నీవు నా గోనెపట్ట విడిపించి, సంతోషవస్త్రము నన్ను ధరింపజేసియున్నావు యెహోవా నా దేవా, నిత్యము నేను నిన్ను స్తుతించెదను."**

– కీర్తన 30:11,12

కొన్ని సార్లు నిన్ను ఎవరూ అర్థం చేసికోకుండా నిందలు వేస్తారు. నిందకు హృదయము బ్రద్ధలవుతుందేమోననిపిస్తుంది. మేలు చేసి కీడనుభవిస్తావు. ఓదార్చేవారి కొరకు కరుణించేవారి కొరకు వెదకితే ఎవరూ కనిపించరు. సూటిపోటి మాటలతో నిన్ను గాయపరచేవారే నీ చుట్టూ ఉన్నారు. కాని సానుభూతి చూపేవారెవరూ లేరు. నీవు ఏడుస్తుంటే సంతోషించే లోకమిది. నిన్ను ఓదార్చేవారి కొరకు కనిపెడితే ఒక్కరైనా లేరని కీర్తన కారుడంటున్నాడు.

**"నిందకు నా హృదయము బద్దలాయెను నేను బహుగా కృశించియున్నాను కరుణించువారి కొరకు కనిపెట్టుకొంటినిగాని ఎవరును లేకపోయిరి. ఓదార్చువారి కొరకు కనిపెట్టుకొంటినిగాని యెవరును కానరారైరి."** – కీర్తన 69:20

కొన్ని సార్లు బంధువులు నిన్ను తృణీకరిస్తారు. ఫంక్షన్‌లకు పెళ్లిళ్ళకు నిన్ను ఆహ్వానించరు. తగ్గించుకొని వెళితే చులకనగా చూస్తారు. ఇలాంటి విషయాలను గూర్చి చింతించకు. వారికి మేమెంత సహాయము చేసాము. పాతసంగతులను మరచిపోయారు. వారి కుమారుని వివాహమునకు పిలువలేదని చింతించకు. మోకాళ్లూని ప్రార్థన చెయ్యి. ఆ సమయము ప్రభువు సన్నిధిలో గడుపు. ఆయనే నిన్ను ఓదార్చుతాడు. నిన్ను తృణీకరించినవారు నీ పాదములమీద పడే రోజు వస్తుంది. ఇల్లు కట్టువారు తృణీకరించిన రాయి మూలకు తలరాయిగా మారిపోతుంది. ఇది దేవునికి సాధ్యము.

దినకరన్ బ్రదర్ ఉద్యోగము లేక పేదరికములో ఉన్నప్పుడు ఆయన మా బంధువని చెప్పడానికి బంధువులు ఇష్టపడేవారు కాదట. బంధువులంతా తృణీకరించారు. 20 సంవత్సరముల ప్రాయములో బ్రతుకుమీద నిరాశతో ఆత్మహత్య చేసికోవాలని రైలు పట్టాలమీదకు వెళుతుండగా ఎవరో తెలిసిన వ్యక్తి ఆపి సువార్త అందించాడు. ప్రభువు ప్రేమను తెలియజేసాడు. దినకరన్ బ్రదర్ ప్రార్థించి ప్రభువు యొద్దనుండి ఆశీర్వాదములు పొంది గొప్ప దైవజనుడిగా ప్రపంచమంతా వాడబడుతుంటే తృణీకరించిన బంధువులు తిరిగి బంధుత్వము కలుపుకోవాలని ఎంతో ప్రయత్నించేవారట. నిన్ను తృణీకరించినవారు వచ్చి నీ పాదములమీద పడి నీకు నమస్కరించే రోజు వస్తుంది. దేవునికి స్తోత్రము! ఓదార్పులేని చీకటి వేళలో దు:ఖసమయములో మనలను ఆదరించి ఓదార్చేవాడు దేవుడే. ఎవరు మరచినా దేవుడు నిన్ను మరువడు.

**"ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దు:ఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు."** – ప్రకటన 21:4

**"వారి దు:ఖమునకు ప్రతిగా సంతోషమిచ్చి వారిని ఆదరించెదను, విచారము కొట్టివేసి నేను వారికి ఆనందము కలుగజేతును."** – యిర్మీయా 31:13

